ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 12 నవంబరు , 2026 | పేజీలు : 6



వివరాలు మెయిన్‌లో

కొనుగోళ్ళు ప్రారంభించాలని రైతులు ధర్నా

భవన నిర్మాణాన్ని వేగం పెంచాలి

వచ్చే సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల తరగతులు ప్రారంభించాలి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు)/కోదాడ రూరల్: కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు గుట్టలలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, కోదాడలో రూ.50 కోట్లతో నిర్మిస్తున్న నవోదయ పాఠశాల నిర్మాణ పనులను బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా మంత్రి చిలుకూరు గుట్టలలో 200 కోట్ల రూపాయలతో 22 ఎకరాలలో నిర్మాణం చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బెస్మెంట్, కాంక్రిట్, పిల్లర్ల పనుల పురోగతి, నిర్మాణంపై సంబంధిత గుత్తేదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యేలోగా పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, 2027/28 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించుటకు సిద్ధం చేయాలన్నారు. తదుపరి కోదాడలో 50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నవోదయ పాఠశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిపై గుత్తేదారులతో సమీక్షించారు. భవన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పి కె.నర్సింహా, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోదాడలో వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/కోదాడ: పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులను బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. రూ.5కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖ నూతన భవన నిర్మాణ పనులను, రూ.8కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అర్‌అండ్‌బి శాఖ నూతన భవన నిర్మాణ పనులను, షాదిఖానా నిర్మాణ పనులను అధికారులు, గుత్తేదారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, భవన నిర్మాణాలను మంచి క్వాలిటితో, నూతన అర్కిటెక్చర్ డిజైన్లతో పట్టణానికి అందం వచ్చే విధంగా నిర్మాణం చేపట్టాలని త్వరలో పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని గుత్తేదారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పి కె.నర్సింహా, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్ఎస్పి కెనాల్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ నిందితులపై కేసులు



వివరాలు మెయిన్‌లో

తప్పుడు అండర్ టేకింగ్‌తో ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్
రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన ఆరుగురిపై కేసు నమోదు : డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి

పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు విద్యా, వైద్యం ఉచితంగా అందించడమే ప్రజాపాలన లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం 100 పడకల ఆసుపత్రిని పరిశీలించి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. డిసెంబర్ 31 నాటికి ఎట్టి పరిస్థితుల్లో కాంట్రాక్టర్ పూర్తిస్థాయిలో 100 పడకల ఆసుపత్రిని అప్పగించాలని ఆదేశించారు. ఆపరేషన్ కోసం సుమారు రూ.1కోటి 20లక్షలతో ప్రత్యేక వైద్య పరికరాలు రానున్న రోజుల్లో రానున్నట్లు తెలిపారు. ఆసుపత్రి నందు ప్రత్యేకంగా ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం వెలుగుపల్లి రుద్రమ్మ చెరువు దగ్గర రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేస్తున్న గోదాముల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిసిహెచ్ఎస్ విద్యాసాగర్ రావు, స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, పిఏసిహెచ్ చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు రేగటి రవి గౌడ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు

20 లోగా దరఖాస్తు చేసుకోవాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



ప్రజాపక్షం/నల్లగొండ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా వివిధ కారణాల వల్ల ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని,గైర్హాజరు ఓటర్లు,శాశ్వతంగా చిరునామా మారిన ఓటర్లు ఈ నెల 20 లోగా నిర్దేశిత అనెక్షర్‌లో దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ మరియు వరంగల్‌ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.గతంలో ఏదైనా కారణం చేత ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వనివారు మరోసారి ఫారాలు సమర్పించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, బీఎల్ఓల ద్వారా బీఎల్ఓలకు ఆ జాబితాను ఇచ్చి గ్రామంలో మరోసారి చదివి వినిపించి ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చే విధంగా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.జిల్లాలో సేకరించని ఫారాలు 1,58,630 ఉన్నాయని, ఇందులో 32,000 మంది చనిపోగా, 1,44,000 మంది ఓటర్లు శాశ్వతంగా చిరునామా మారిన కేసులు ఉన్నాయని,18,000 మంది ఓటర్లు ఇదివరకే ఏదో ఒక చోట నమోదయ్యారని, 6,978 మంది ఆబ్సెంట్ ఓటర్లు ఉన్నారని,ఇతరులు182 మంది ఉన్నారని వివరించారు. ఇందులో శాశ్వతంగా చిరునామా మారిన వారు,అలాగే ఆబ్సెంట్ ఓటర్లు మాత్రం ఈ నెల 20 లోపు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి,డీటీ సందీప్ పాల్గొన్నారు.



పాలేరువాగులో పడి వ్యక్తి మృతి

ప్రజాపక్షం/అనంతగిరి: మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామానికి చెందిన భాష్యం వీరయ్య మంగళ వార గేదెలు మేపేందుకు పాలేరువాగు పరిసరాలకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. రోజు మాదిరిగానే గేదెలను మేపేందుకు వెళ్లిన ఆయన సాయంత్రం మైనా ఇంటికి తిరిగి రాలేదు. అయితే గేదెలు మాత్రమే ఇంటికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు కలిసి పాలేరు వాగు పరిసర ప్రాంతాలను వెతికారు. రాత్రి నుండి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకి లభించలేదు. బుధవారం వాగులో వీరయ్య మృతదేహం కనిపించడంతో బయటకు తీశారు. గేదెలు మేపుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారీ వాగులో పడటంతో ఈతరాక మృతిచెందినట్లు తెలిపారు. ఈ సంఘటనలో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా హరిప్రసాద్ బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ తహసిల్దార్‌గా బాశెట్టి హరిప్రసాద్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సూర్యాపేట ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (డిఎవో)గా విధులు నిర్వర్తించిన ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా తహసిల్దార్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు, నూతన తహసిల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ముందస్తు కసరత్తు

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : త్వరలో జరగనున్న పట్టభద్రుల శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల నిర్వహణపై రెవెన్యూ యంత్రాంగం ముందస్తు కసరత్తు ముమ్మరం చేసింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ఎన్నికల్లో ఇక్కడ కేవలం రెండే పోలింగ్ బూతులు ఉండగా, ఈసారి ఓటు నమోదుకు పట్టభద్రుల నుండి అనూహ్య స్పందన వచ్చింది. నవంబర్ 4, 2026 నాటి అధికారిక గణాంకాల ప్రకారం పెన్‌పహాడ్ మండలంలో ఇప్పటికే 2,598 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదయ్యాయి. ఓటు నమోదుకు ఇంకా గడువు ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సతీష్, ఆర్ఐ రంజిత్ రెడ్డి, అజిజ్ ఉనిస తదితరులు పాల్గొన్నారు.



స్వాములకు సేవ చేయడం పవిత్రం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: స్వాములకు సేవ చేయడం ఎంతో పవిత్రమైన కార్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన తన సతీమణి మాధవితో కలిసి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 3 వేల మంది అయ్యప్ప, ఆంజనేయ, శివ దీక్షాపరులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా 41 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రమణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



బుల్లెట్ ట్రైన్ సాధన కోసం వాడవాడలా వంటావార్పు



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా కొనసాగించాలంటూ జరిగే ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 21న నిర్వహించ తలపెట్టిన వంటావార్పును విజయవంతం చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన కోకన్వీనర్లు పెద్దిరెడ్డి రాజా, ధర్మార్జున్‌లు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని తిరుమల గ్రాండ్ సమావేశ హాల్‌లో జరిగిన బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటి ఉద్యమ కార్యాచరణ సమావేశంలో వారు మాట్లాడారు. వంటావార్పు సక్సెస్ కోసం ఈనెల 13న పట్టణంలోని కిరణా మర్చంట్ అసోసియేషన్ భవనంలో వర్తక వాణిజ్య వ్యాపార విద్యా కార్మిక భాగస్వామ్య సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్ గౌడ్, చల్లమల్ల నరసింహా, కొత్తపల్లి శివకుమార్, బూర వెంకటేశ్వర్లు, వెలుగు వనిత, భూపతి రాములు, జీడి బిక్షం, అనంతుల మధు, బొమ్మగాని శ్రీనివాస్, నేరెళ్ల మధు, సింహాద్రి పాల్గొన్నారు.

ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు పెంచాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తుంటే వారికి కనీస వేతనాలు పెంచుతామని ఎన్నికలకు ముందు ప్రకటించి అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలో చండ్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) సూర్యాపేట జిల్లా కమిటి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆచరించకుండా రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్లను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలను రూ.42వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు కామల్ల శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు వి. నరసింహారావు, దేశోజు మధు, జిల్లా కమిటి సభ్యులు సామ నర్సిరెడ్డి, నాగవెల్లి రామనర్సయ్య పాల్గొన్నారు.

రూ.26 వేల వేతనం చెల్లించాలి : బంటు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, రోగుల సంరక్షణ, భద్రతా విభాగాల కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, రోగుల సంరక్షణ, భద్రతా సిబ్బందికి చట్టప్రకారం వేతనాలు పెంచడంతో పాటు పండుగ సెలవులు, జాతీయ సెలవులు, ఆర్జిత సెలవులు అమలు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం ఒక నెల వేతనాన్ని బోనస్‌గా చెల్లించాలని, ప్రతి కార్మికుడికి 2 జతల యూనిఫారాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా 1వ తేదీన వేతనాలు చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ మొత్తాలను కార్మికుల ఖాతాల్లో సక్రమంగా జమ చేయాలని విన్నవించారు.ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి పారిశుద్ధ్య, భద్రతా, రోగుల సంరక్షణ కార్మికుల వేతనాలు పెంచాల్సి ఉన్నప్పటికీ, ఈసారి 4 సంవత్సరాలు దాటినా పెంపుదల జరగలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విధుల్లో చేరిన కార్మికులకు కనీసం రూ.16 వేలు చెల్లించాలని జీవో నంబర్ 6 జారీ చేసిందని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో 10 నుంచి 20 సంవత్సరాల సర్వీసు కలిగిన కార్మికులకు వారి అనుభవం, సేవలను పరిగణనలోకి తీసుకుని న్యాయబద్ధంగా నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు ఎస్కే షమీం, రామలింగం, బిక్షం, స్వామి, బేగం పాల్గొన్నారు.



నిరుపేద విద్యార్థులకు ఫీజులు చెల్లించటం అభినందనీయం

ప్రజాపక్షం/కోదాడ: నిరుపేద విద్యార్థుల చదువుకు దూరం కాకుడదనే లక్ష్యంతో ప్రవాస భారతీయుడు పానుగంటి రుషి 50 మంది విద్యార్థుల ఫీజులకు 47వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని జిల్లా డిఐ ఈఓ బి.సులోచనరాణి పేర్కొన్నారు. బుధవారం కోదాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. మానవసేవే మాధవసేవనే దృక్పదంతో నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా సహకరించి వారి భవిష్యత్‌కు భరోసా కల్పించారని పేర్కొన్నారు. ఆర్థికంగా సహాయం చేసేందుకు తోడ్పడిన భౌతికశాస్త్ర అధ్యాపకులు పారుగంటి రాజేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి, యాదగిరి, బాల భీమరావు, రమేష్, రాజేష్, వెంకన్న, గోపికృష్ణ, ముస్తాఫా, జ్యోతిలక్ష్మి, మమతా, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: టిఎస్‌యూటిఎఫ్ సూర్యాపేట జిల్లా 6వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం మండల నాయకులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. నవంబర్ 14, 15 తేదీల్లో హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో నిర్వహించనున్న మహాసభల కరపత్రాలను బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షులు ఆర్.శ్రీనయ్య, ప్రధాన కార్యదర్శి బి.అక్కయ్యబాబు లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగ బలోపేతం, పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎండి రషీద్‌ఖాన్, ఎన్. నర్సింహారావు, కె. వెంకటేశ్వరరావు, జానయ్య, అన్నపూర్ణ, ఎస్‌డి హుస్రున్ పాల్గొన్నారు.

సకాలంలో చికిత్స తీసుకుంటే సాధారణ జీవితం సాధ్యం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: సకాలంలో సరైన చికిత్స తీసుకుంటే వయసుతో సంబంధం లేకుండా సాధారణ జీవితం గడపవచ్చని సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన వైద్య బృందంతో కలిసి మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన 65 ఏళ్ల వృద్ధుడు తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారని వివరించారు. పరీక్షల్లో ఊపిరితిత్తులు పూర్తిగా గట్టిపడిపోవడంతో సదరు రోగికి సాధారణంగా శ్వాస తీసుకోవడం కూడా అత్యంత కష్టంగా మారిందని పేర్కొన్నారు.దీంతో దాత లభించే వరకు రోగిని ఇక్మో లైఫ్ సపోర్ట్ పై ఉంచి ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. సరిపడా దాత లభించిన వెంటనే అత్యంత సంక్లిష్టమైన డబుల్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి వైద్యుల బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





డీలర్లకు ఇచ్చే బియ్యంలో తరుగు లేకుండా చర్యలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ నుండి డీలర్లకు ఇచ్చే బియ్యంలో తరుగు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాంపతినాయక్‌తో కలిసి ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో నిల్వ ఉంచిన బియ్యం నిల్వలు, నాణ్యతా ప్రమాణాలు, వేగంగా పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం రేషన్ డీలర్లతో ప్రత్యేకంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. పౌరసరఫరాల శాఖ అధికారులు, గోదాము నిర్వాహకులు, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే వ్యక్తి వికాసం, జ్ఞానం పెరుగుతాయి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: విద్యతోనే వ్యక్తి వికాసం, జ్ఞానం పెరుగుతాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు. బుధవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మిర్యాల గూడ పట్టణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా వేత్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని వివరించారు.విద్య అనేది ప్రతి మనిషి జీవితంలో వెలుగులు నింపే అత్యంత శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలందరికీ నాణ్యమైన విద్య సమానంగా అందినప్పుడే నిజమైన సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయుల హక్కుల పోరాటమే ధ్యేయం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఉపాధ్యాయుల హక్కుల సాధన, సంక్షేమమే ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి. సదానందం గౌడ్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లాలో నిర్వహించనున్న సంఘ సమావేశానికి వెళ్తూ మార్గమధ్యలో మిర్యాలగూడ పట్టణంలో ఆయన కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు. గత 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పోరాడుతున్న ఏకైక సంఘం ఎస్‌టియు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ కొనకంచి వీర రాఘవులు, ఎస్‌టియు టిఎస్ నాయకులు అంబటి వీర నారాయణ, కొనకంచి వెంకటేశ్వర్లు, అంగోతు తావుర్య, రమావత్ రామ్ సింగ్, రమావత్ లాలు పాల్గొన్నారు.



రవాణా సౌకర్యాల మెరుగుకే ప్రాధాన్యత

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రవాణా సౌకర్యాల మెరుగుకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ జంక్షన్ వద్ద ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రధాన రహదారిపై సురక్షితంగా ప్రయాణించేలా ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన 100 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించి రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈదులగూడ జంక్షన్ వద్ద 100 ఫీట్ల విస్తీర్ణంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం



వేగంగా పూర్తయితే పట్టణం నుంచి ప్రధాన రహదారి పైకి వెళ్లే వాహనదారులకు, స్థానిక ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాల కృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పీడితుల గొంతుక..రంగవల్లి



ప్రజాపక్షం/నకిరేకల్ : పేద, పీడిత ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ రంగవల్లి అక్క త్యాగం చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ప్రజల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.నకిరేకల్‌లో బుధవారం పీడీఎస్‌యూ మాజీ నాయకురాలు కామ్రేడ్ రంగవల్లి అక్క చిత్రపటానికి పూలమాలు వేసి 27వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్యావిధానం కోసం రంగవల్లి అక్క నిరంతరం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ నాయకులు రాయి కృష్ణ,రైతు కూలీ సంఘం నాయకులు బొమ్మకంటి కొమరయ్య,పలస యాదగిరి,బీసీపీ నాయకులు గాజుల శ్రీను,బోలి కొండ లింగయ్య,న్యూడెమోక్రసీ నాయకులు గజ్జి రవి, అంబటి చిరంజీవి,ప్రజాసంఘాల నాయకులు సాదుల నరసయ్య,కాశీరాం,కప్పల వసంత, దుర్గం

స్కిల్ డెవలప్మెంట్ తోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : యువత నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి పొందాలని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారుబుధవారం నల్లగొండలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ కేంద్రంలో హైదరాబాద్ న్యాక్ డీజీ ఎం.శ్రీనివాస్ రెడ్డితో కలిసి శిక్షణ ప్రయోగశాలలను ప్రారంభించారుఅనంతరం జరిగిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.నేటి ప్రపంచంలో విద్యతోపాటు నైపుణ్య అభివృద్ధి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా నల్లగొండలో రూ.20 కోట్లతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో న్యాక్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ న్యాక్ డైరె



క్టర్ జనరల్ ఎం శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఎం.రాజి రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం.ఏ.హఫీజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్,కార్పొరేటర్ మహమ్మద్ ఇబ్రహీం,వివిధ కంపెనీల ప్రతినిధులు బూరుగు సుభాష్‌పాల్గొన్నారు.

ఇంటికో మనిషి..ఊరికో బండి..నల్లగొండకు రండి

ప్రజాపక్షం/నకిరేకల్: అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా నల్లగొండలో ఈనెల 15న ఎన్జీ కళాశాలలో నిర్వహించనున్న బహిరంగ సభకు ఇంటికో మనిషి..ఊరికో బండి..నల్లగొండకు రైతులు,ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల పిలుపునిచ్చారు.ఈమేరకు నకిరేకల్ మండలం తాటికల్లు గ్రామంలో ప్రచార జీపు జాతను ప్రారంభించారు. నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే జాతీయ మహాసభలు రైతుల సమస్యలు,హక్కులపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేయనున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బొజ్జ చిన్న వెంకులు,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వంటేపాక వెంకటేశ్వర్లు,ప్రజాసంఘాల నాయకులు సాకుంట్ల నరసింహ,వంటేపాక కృష్ణ,కారింగ్ యాదయ్య, చలగాని భిక్షం,పిట్టల లక్ష్మి,దొరేపల్లి ఎల్లయ్య,మర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సమ్మ మృతి పట్ల సంతాపం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుంబడాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు యామగాని సత్యనారాయణ సతీమణి యామగాని నర్సమ్మ ఆకస్మిక మరణం పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపాన్ని వ్యక్తం చేశారు. యామగాని నర్సమ్మ మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని నర్సమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



రైస్‌మిల్లులో పనిచేసే బిహార్ కార్మికుడు ఉరివేసుకుని మృతి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: మండలంలోని దిర్శించర్ల గ్రామ పరిధిలో ఉన్న సాయి హనుమాన్ రైస్‌మిల్లులో హమాలీగా పనిచేస్తున్న బిహార్ రాష్ట్రానికి చెందిన రామ్‌దయాల్‌కుమార్ (26) మంగళవారం రాత్రి ఉరివేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ గోపాల్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రామ్‌దయాల్‌కుమార్ కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇబ్బందులు పడుతున్నాడని, ఈ క్రమంలో మంగళవారం రాత్రి బిహారోలో ఉన్న తన బంధువులకు ఫోన్ చేయగా, వారితో ఫోన్‌లో వాగ్వివాదం జరిగినట్లు తెలిసింది. అనంతరం రాత్రి పది గంటల సమయంలో అతను కనిపించకపోవడంతో తోటి బిహార్ కార్మికులు మిల్లు పరిసర ప్రాంతాల్లో వెతికారు. ఈ క్రమంలో మిల్లు పక్కనే ఉన్న పొలంలోని కంపచెట్టుకు ఎర్రటి వస్త్రంతో ఉరివేసుకున్న స్థితిలో రామ్‌దయాల్‌కుమార్ కనిపించాడు. 108 అంబులెన్స్ లో రామ్‌దయాల్ కుమార్‌ను మిర్యాలగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి బాబాయి సుధీర్ మాతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వరి కొయ్యకాలను కాల్చొద్దు..



ప్రజాపక్షం/నకిరేకల్ : వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలే కొయ్యకాలు,గడ్డిని కాల్చకుండా నేలలో కలియదున్ని భూసారాన్ని కాపాడాలని మండల వ్యవసాయాధికారి మహమ్మద్ జానీమియా రైతులకు సూచించారు.బుధవారం నోముల గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని పోషకాలు నశించడంతో పాటు వాయు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి,పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు.కంబైన్ హార్వెస్టర్లతో కోతలు చేపట్టేటప్పుడు వరి కాండాలను నేల మట్టానికి 1015 సెం.మీ. ఎత్తులో కోయాలని సూచించారు. కోత అనంతరం మిగిలిన గడ్డి,కొయ్యకాలను స్ట్రా మల్చర్,రోటావేటర్ వంటి యంత్రాలతో చిన్న ముక్కలుగా చేసి నేలలో కలియదున్నాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో ఎ.లింగయ్యతో పాటు రైతులు ఎల్లకంటి వెంకటేశ్వర్లు,యానాల ఇంద్రారెడ్డి,నాగిల్ల సైదులు, భూపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాపక్షం/మునుగోడు : మండలంలోని కొంపెల్లి,చీకటి మామిడి తదితర గ్రామాలలో బుధవారం చౌకధరల దుకాణాల్లో రాష్ట్ర సివిల్ సప్లై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో స్పెషల్ సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు లక్ష్మారెడ్డి, రామారావు రేషన్ దుకాణాల్లో బియ్యం నిల్వలు,పంపిణీ రికార్డులు,ఈపాస్ యంత్రాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్లు,లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేసిన వివరాలను సరిచూశారు. బియ్యం,ఇతర నిత్యావసర సరుకుల నిల్వలు రికార్డులకు సరిపోతున్నాయా లేదా అని తనిఖీ చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు.రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. వారి వెంట సప్లై ఎస్ఐ నరసింహ,రిటైర్డ్ ఎస్ఐ జంగయ్య ఉన్నారు.





ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ప్రతినిధి: సూర్యాపేట పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 65పై ఈనాడు ఆఫీస్ జంక్షన్ వద్ద రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారడంతో సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు ముందస్తు తక్షణ చర్యలు చేపట్టారు. బుధవారం ట్రాఫిక్ పోలీసులు జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమన్వయం చేసుకొని సిబ్బంది సహకారంతో రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు రహదారులపై ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

రాష్ట్ర కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ప్రతినిధి: నవంబర్ 12 నుండి 14 వరకు వికారాబాద్ జిల్లాలో జరగనున్న 36వ సబ్ జూనియర్స్ బాలుర కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా జట్టు ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు వరుణ్ (కెప్టెన్), విగ్నేష్, మున్నర్, కార్తీక్, వినయకుమార్, అక్షిత్, తేజ, గణేష్, రిషివర్ధన్, విగ్నేష్, వినయ్, అరవింద్, లక్ష్మీప్రసాద్, చందు, స్టాండ్ బైలుగా హరీష్, లోకేష్, కోచ్ నవీన్, మేనేజర్ ఖాజాలు ఎంపికైనట్లు వివరించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ప్రతినిధి: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సిద్ధార్థ నేచర్ క్యూర్, వెల్‌నెస్ ఆక్యుపంక్చర్, ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను డాక్టర్ వీరస్వామితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తగిన వైద్యుల సలహాలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ముందుకొచ్చిన ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి రమేష్, నాయకులు కొత్తపల్లి శివకుమార్, కొత్తపల్లి రేణుక, చిన్న శ్రీరాములు, వెంకన్న, వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం



ప్రజాపక్షం/కోదాడ: పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోదాడ బైపాస్‌రోడ్డులోని కాకతీయ సేవా సమితి కళ్యాణ మండపంలో శంకర నేత్రాలయ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని నల్లగొండ ఎంపి రఘువీర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి తోడుగా నిలుస్తూ పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్న కాకతీయ సేవా సమితి ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినందించారు. ఎంపి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ఉచిత సేవలను మరింత వేగవంతం చేసేందుకు అవసరమయ్యే ఆధునిక వైద్య పరికరాల కొనుగోలు కోసం తన ఎంపి నిధుల నుంచి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా మొదటి రోజు 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతరామయ్య, పోటు రంగారావు, జాస్తి సుబ్బారావు, మాధవరావు పాల్గొన్నారు.

కాలనీ మధ్యలో సెల్‌టవర్ తొలగించాలని ధర్నా



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ప్రతినిధి: జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన సెల్‌ఫోన్ టవర్‌ను వెంటనే తొలగించాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 8వ వార్డు కుసుమవారిగూడెం కాలనీవాసులు బుధవారం ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పోతురాజు ఇందుశ్రీ అనిల్ మాట్లాడుతూ గతంలో వార్డు ప్రజలు పలుమార్లు కలెక్టర్, మున్సిపల్, పోలీస్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టవర్ ఏర్పాటు చేయవద్దంటూ తాము ధర్నా చేస్తే మాత్రం పావుగంటలోనే పోలీసులు వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. చిన్నపిల్లలు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఉన్నారని సెల్‌టవర్ నుంచి వెలువడే రేడియేషన్ ప్రభావంపై ఆందోళన చెందుతున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని నివాస ప్రాంతంలో టవర్ నిర్మాణం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీవాసుల ఆందోళనను అధికారులు పరిగణలోనికి తీసుకొని సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ ధర్నాలో రవీందర్, రమాదేవి, యూసుఫ్, సుల్తానా, వసీమా, నజీర్, రాములు, రవీందర్ రెడ్డి, వెంకన్న, గోపాల్ రెడ్డి, నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అనంతగిరి మండల నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఇరుగు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/అనంతగిరి: మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఇరుగు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. పాత్రికేయ రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ వివిధ బాధ్యతలు చేపట్టిన ఆయన నేడు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష పీఠాన్ని అదిరోహించడం పట్ల పలువురు పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా కొలిచలం శ్రీనివాసరావు, గౌరవ సలహాదారుడిగా గద్దె రాంబాబు, అధ్యక్షునిగా ఇరుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా అల్లు చలం, ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి ఉపేందర్‌గౌడ్, కోశాధికారిగా శ్రీరామ్ రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఇరుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉంచిన అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్క పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తానని స్పష్టం చేశారు. వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయి ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు గుండ్లపల్లి వెంకన్న, బుర్ర పవన్, సోమగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యం



ప్రజాపక్షం/కోదాడ: దీక్షలో ఉన్న అయ్యప్పస్వాములకు, ఇతర భక్తులకు గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కొనియాడారు. బుధవారం కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న గాలి రమేష్‌నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు నిర్వాహకులు గాలి శ్రీనివాసనాయుడుతో కలిసి స్వాములకు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 1000 మంది స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నేటి నుండి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని మాలలు ధరించిన స్వాములందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసనాయుడు, సీతరాంసింగ్, గంగిరెడ్డి రాకేష్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చైతన్యనాయక్, సైదానాయక్, దేవాలయ గురుస్వాములు, ప్రముఖులు పాల్గొన్నారు.



ఉదావత్ లచ్చిరాంకు ఘన సన్మానం

ప్రజాపక్షం/మర్రిగూడ : తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి చేరుకున్న సందర్భంగా,సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.కిరణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ కలిసి దామెర భీమనపల్లి పాఠశాల ఆవరణలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 17వ తేదీన సీపీఎస్ పరిధిలోని ఉద్యోగ,ఉపాధ్యాయులందరూ సామూహికంగా సెలవులు పెట్టి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని꠰ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు యుగంధర్,రఘువర్ధన్ రావు,పాఠశాల ఉపాధ్యాయులు మంజులత,కొండ శ్రీనివాస్,మీనా,నీలిమ,సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



ప్రజాపక్షం/నల్లగొండ (నార్కట్‌పల్లి): రైతులు దళారులను నమ్మి మోసపోకుండా,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద సూచించారు.మండలంలోని ఏపీ లింగోటం, మాండ్ర, తొండ్లాయి,అక్కినపల్లి,బెండలపహాడ్, నక్కలపల్లి,షాపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి,గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బింగి కొండయ్య,ధార యాదయ్య, వీరయ్య,సిద్ధగోని స్వామి,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వేరుశనగ విత్తనాల పక్కదారి మళ్లింపుపై వ్యవసాయశాఖ తనిఖీలు

ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా చందంపేట మండలంలో రైతులకు ఉచితంగా పంపిణి చేస్తున్న వేరుశనగ విత్తనాలను కొంత మంది రైతులు తీసుకున్న వెంటనే విక్రయిస్తున్నారనే సమాచారంతో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దేవరకొండ మండల పరిధిలోని శ్రీరామ్ ఇండస్ట్రీస్‌తో పాటు పలు మిల్లులు వేరుశనగను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పలు మిల్లులపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. రైతులు వ్యవసాయ అవసరాల కోసం తీసుకున్న ఉచిత వేరుశనగ విత్తనాలను శుద్ధి చేయించుకొని పొలాల్లో విత్తుకోవాల్సి ఉండగా కొంత మంది రైతులు వాటిని విక్రయిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ తనిఖీలలో దేవరకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీలక్ష్మీ, ఏవోలు రవికుమార్, లక్పతి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.





విద్యతోనే ఉజ్వల భవితకు బాటలు

ప్రజాపక్షం/నకిరేకల్: యువత విద్య ద్వారా ఉన్నత ఆశయాలు,ఆదర్శాలతో ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బెల్లి యాదయ్య అన్నారు.బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.భారత తొలి విద్యాశాఖ మంత్రి, దేశభక్తుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించడం జాతీయ సమైక్యతకు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.హరిత,మధుసూదన్రెడ్డి,డాక్టర్ శంకర్,నర్సింహాచారి, రవీందర్,ఉపేందర్,ఉదయ్కుమార్,మాధురి,కార్యాలయ సిబ్బంది వెంకన్న,వెంకట్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంపై గ్రామసభ

ప్రజాపక్షం/నాంపల్లి :ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు,కటిక పరిస్థితులు, తాగునీరుసాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు నాంపల్లి మండల పరిధిలోని చిట్టంపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ కోరె దేవేందర్ సైదులు అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు.ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులను అధిగమించడానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశం,వార్డు సభ్యులు సిరియాల వెంకట రాములు, గోపిశెట్టి రాము, బుషిపాక లక్ష్మయ్య, వ్యవసాయ శాఖ అధికారి అనూష,రైతులు పాల్గొన్నారు.

సర్పంచ్ భర్త వ్యక్తిగత ఖాతాలోకి మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు?

ప్రజాపక్షం/డిండి; నల్గొండ జిల్లా డిండి మండలం ప్రతాప్నగర్ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు స్వాహా చేసినట్లు మల్టీపర్పస్ వర్కర్ రాజు బుధవారం ఆరోపించారు. ప్రతాప్నగర్ గ్రామసర్పంచ్ భర్త మల్టీపర్పస్ వర్కర్గా పనిచేస్తున్నట్లు గ్రామ పంచాయతీ నిధుల నుండి జీతం తీసుకోవడం జరుగుతుందని మల్టీ పర్పస్ వర్కర్గా వాంకుడావత్ రాములు, వాంకుడావత్ రాజులకు చెందిన ఒక నెల జీతం రూ. 9500, 7440లను వారికి ఇవ్వకుండా సదరు సర్పంచ్ భర్త తన వ్యక్తిగత ఖాతాలోనికి జమ చేసుకోవడం జరిగిందని మల్టీపర్పస్ వర్కర్లు రాములు, రాజులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా వర్కర్ల జీతాలు వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భర్తపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉచిత శిబిరం

ప్రజాపక్షం/నాంపల్లి : మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం పరిధిలోని వడ్డేపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో వడ్డేపల్లి,స్వాములవారి లింగోటం గ్రామ పంచాయతీల ఆవరణలో బుధవారం ఏఐ మొబైల్ చెస్ట్ ఎక్స్రే వైద్య ఉచిత శిబిరంఏసీఎఫ్ క్యాంపును నల్గొండ వైద్య బృందం నిర్వహించింది.ఈ శిబిరంలో బీపీ,షుగర్ రుగ్మతలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఎక్స్రే తీసి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భర్త జంపాల సైదులు,ఉప సర్పంచ్ బుషిపాక యాదయ్య,వైద్య సిబ్బంది ఎస్టిఎస్ సైదులు,ఎస్టిఎల్ఎస్ వసంత, టీబీ సోదల్ పర్సన్ శ్రీధర్, శ్రీనివాస్,టీబీ అలర్ట్ ఇండియా ఇనాయత్,శ్రీను,వెంకన్న,ఏఎన్ఎం మహాలక్ష్మిపాల్గొన్నారు.



ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఓటర్ల నమోదు అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన ప్రతి పౌరుడు తమ పేర్లను ఆన్లైన్ ద్వారా లేదా సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఇంకా మ్యాపింగ్ కాని 3,300 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. అటువంటి వారు వెంటనే బూత్ లెవెల్ ఆఫీసర్ను కలిసి తమ వివరాలను సరిచేసుకోవడంతో పాటు ఫామ్ 6 ద్వారా దరఖాస్తులను సమర్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, ఎస్ఏ సతీష్, ఎఐఎంఐఎం జిల్లా సంయుక్త కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్, ఎంసిపిఐయు నాయకులు వస్కుల మట్టయ్య, సిపిఎం నాయకులు మల్లు గౌతంరెడ్డి, బివిస్పి నాయకులు షేక్ గాలిబ్, బిజెపి నాయకులు సిహెచ్. అభి, తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న పాలకులు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : రైతుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నాయని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత,డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. పాలకుల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కవులు తమ కలాలను ఎక్కుపెట్టాలని,రైతు సంక్షేమమే ధ్యేయంగా రచనలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నల్లగొండలో జరుగుతున్న సందర్భంగా దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి సంఘీభావంగా బుధవారం టీఎన్జీఓ భవన్లో తెలంగాణ సాహితీ,ప్రజా నాట్య మండలి,రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు జనకవనం కవి, గాయక సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నందిని సిధారెడ్డి మాట్లాడారు. ఎద్దు ఏడ్చిన వ్యవసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి ప్రభుత్వాలు రైతాంగానికి ద్రోహం చేశాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేరెడ్డి యాదగిరి రెడ్డి,బైరెడ్డి కృష్ణారెడ్డి, మునాసు వెంకట్,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,డాక్టర్ పగడాల నాగేందర్,వురిమల్ల సునంద,కాక మంజన్న,ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కట్ట నరసింహా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల ఆనంద్,ప్రముఖ బాల సాహిత్యవేత్త పుప్పాల కృష్ణమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నలీమ పాల్గొన్నారు

ఎమ్మెల్సీ బరిలోకి యార్కల శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాన్ని వదిలి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టేందుకు తెలంగాణ అటవీ శాఖలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్గా పనిచేస్తున్న యార్కల శ్రీనివాస్ గౌడ్ నిర్ణయించుకున్నారు. నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు ప్రభుత్వ ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) కోరుతూ అక్టోబర్2న ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్కు దరఖాస్తు సమర్పించారు.ప్రస్తుతం అటవీ శాఖలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్గా, ఎఫ్డీఓ ఆసిఫాబాద్ బాధ్యతల పరిధిలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గౌడ్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్షంగా కృషి చేయాలనే సంకల్పంతో ప్రజా జీవితంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఆయన వీఆర్ఎస్ దరఖాస్తుకు ప్రభుత్వ ఆమోదం లభించాల్సి ఉంది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా కాకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవనున్నట్లు వెల్లడించారు.

జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సోషల్ సైన్స్,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒకరని అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి అధ్యక్షత వహించగా, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ మ్యాతరి ఆనంద్ పాల్గొన్నారు.





పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్ష ఫీజు వితరణ

ప్రజాపక్షం/గరిడేపల్లి: ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చడం ప్రభుత్వ బాధ్యత అని, ఉపాధ్యాయ సంఘాల కృషితోనే పాఠశాలకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు బూట్లు, సాక్సులు వంటి సౌకర్యాలు లభిస్తున్నాయని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్టియు సంఘం, ప్రాణక్ హీలింగ్ యోగ సంస్థ సంయుక్త సహకారంతో 22 మంది విద్యార్థులకు 5500 పరీక్ష ఫీజులను నగదు రూపంలో ప్రధానోపాధ్యాయురాలు నాగమణి అందించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఎస్టియు నాయకులు పద్మ, కెవి సత్యనారాయణ, వీరరాఘవులు, పిట్టల నాగేశ్వరరావు, మీసాల నర్సింహారావు, జానకిరెడ్డి, హరి లాల్, శశికళ, విజయనిర్మల, ప్రదీప్, ఉష పాల్గొన్నారు.

రూ. 1.60 లక్షల ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/ మర్రిగూడ : ఇటీవల అనారోగ్యంతో మరణించిన హైదరాబాద్ ఆరోగ్య మిత్ర హైమావతి కుటుంబానికి తోటి ఆరోగ్యశ్రీ ఉద్యోగులు పెద్ద ఎత్తున అండగా నిలబడ్డారు. రూ.1.60లక్ష ఆర్థిక సహాయాన్ని ఆమె భర్త శ్రీనివాస్,కూతుర్లు అశ్విత,అనునితలకు హైదరాబాద్లోని వారి నివాసంలో అందజేశారు.ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జనరల్ మేనేజర్ నరేష్ కుమార్,హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పాషా,టీం లీడర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య మిత్రలు తమకు తోచిన సహాయాన్ని చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి హైమావతి కుటుంబంతో పాటు ఈ మధ్యకాలంలో చనిపోయిన ఆరోగ్య మిత్రల కుటుంబాలందరికీ తక్షణమే రూ.20 లక్షల ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజు,అసోసియేట్ ప్రెసిడెంట్ సుమన్,వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణు, ఉపాధ్యక్షులు కిషోర్,టీం లీడర్ సంతోష్,ఆరోగ్య మిత్రలు సునీత,సరస్వతిపాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

ప్రజాపక్షం /భువనగిరిరూరల్: భువనగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలల్లో ప్రభుత్వ పథకాలు(ఇందిరమ్మ ఇండ్లు) అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వార ఎంపిక చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచ్ల సంఘం పక్షాన సర్పంచ్ల వర్కింగ్ ప్రెసిడెంట్, భువనగిరి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో భువనగిరి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా హౌజింగ్ పిడిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు పసుమటి మమత నరేందర్ రెడ్డి, తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, నమాత్పల్లి సర్పంచ్ అతికం అరుణ లక్ష్మీనారాయణ గౌడ్, తాజ్పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, బోల్లెపల్లి సర్పంచ్ గోద రమాదేవి శ్రీనివాస్ గౌడ్, బండసోమారం సర్పంచ్ కటికే జంగయ్య, నందనం సర్పంచ్ నాగేల్లి గిరిజరమేష్ గౌడ్ పాల్గొన్నారు.



భావితరాలకు ఆజాద్ పోరాట స్ఫూర్తి





ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: భారతరత్న,భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పోరాట స్ఫూర్తిని,ఆలోచనా దృక్పథాన్ని భావిత రాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలె క్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకొని బుధవా రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రప టానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళుల ర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హాఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,జిల్లా అల్పసంఖ్యాక వ ర్గాల సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి,కార్పొరేటర్లు, మైనార్టీ పెద్దలు ఏవీ ఖాన్,షరీఫుద్దీన్ ఈ కార్యక్రమం లో పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ఆధునిక విద్యకు ఆధ్యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని పలు వురు కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని గ్రంధాలయంలో టిపి సిసి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి అజీజ్ పాషా ఆధ్వర్యంలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గెల్లి రవి, గ్రంధాలయ కమిటి చైర్మన్



బచ్చు రామారావు, మాజీ సర్పంచ్ గొట్టె రామయ్య, విజిలెన్స్ కమిటి మెంబర్స్ గల్లా వెంకటేశ్వర్లు, పోతుల జ్ఞానయ్యలు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు నేటి విద్యార్థులకు ఎంతో మార్గద ర్శకమని కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లిరెడ్డి భీమార్జునరెడ్డి తెలిపారు. బుధవారం మిర్యాల గూడలోని కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎ స్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్.స్వప్న, అధ్యాపకులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ రవీందర్, నాగరాజు, నాగరేఖా రాణి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాధ్యాయులు సుధాకర్, శ్రావణి, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.





ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం సమీపంలో మహాతేజ రైస్ మిల్లు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఆర్‌టిసి బస్సు ఢీకొట్ట డంతో బస్సు డ్రైవర్,కండక్టర్‌తో పాటు పలువురు ప్రయాణికులు స్వల్ప గాయాలపాలయ్యారు.ట్రాక్టర్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స నిమిత్తం నల్ల గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ట్రాక్టర్‌పై ఉన్న శెట్టిపాలెం గ్రామానికి చెందిన నూకపంగ వెంకటేశ్వర్లుతో పాటు మరొకరికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. బస్సులో ప్రయాణిస్తున్న సుమారు ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయని, క్షతగాత్రులను మిర్యాల గూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కథనం పేర్కొంది. ఎస్ఐ సురేష్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపింది.

బస్సు సౌకర్యం కల్పించండి



ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామాలైన ఎరుకలగుట్ట, తాళ్లగడ్డ, రావువారిగూడెం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ఎలికట్టి భరత్ మిర్యాలగూడ ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.మిర్యాలగూడ నుంచి ఎరుకలగుట్ట, తాళ్ల గడ్డ, రావువారిగూడెం,పాములపాడు మీదుగా సూర్యాపేట వరకు ఆర్‌టిసి బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.సరైన రవాణా సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు,ఉద్యో గులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్సులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని,దీనివల్ల సమయం వృథా కావడంతో పాటు ఆర్థిక భారం పడుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంటా స్వాతి నర్సయ్య,వార్డు సభ్యుడు ఇట్టమల్ల సందీప్,నాయకులు కంక ణాల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జిగా కె.వి.ఎస్. హరీష్ బాబు

ప్రజాపక్షం/నకిరేకల్ : న్యాయస్థానానికి వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించడమే ధ్యేయమని,కేసుల త్వరితగతిన పరిష్కారా నికి న్యాయవాదులు,కోర్టు సిబ్బంది, పోలీసులు పూర్తిస్థాయిలో సహకరించాలని నకిరేకల్ నూతన జూనియర్ సివిల్ జడ్జి కె.వి. ఎస్.హరీష్ బాబు పిలుపునిచ్చారు.సాధారణ బదిలీల్లో భాగంగా దేవరకొండ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చిన ఆయన బుధవారం న్యాయస్థానంలో జూనియర్ సివిల్ జడ్జిగా అధికారికంగా బాధ్య తలు స్వీకరించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూజర్ల శంబయ్య,కార్యదర్శి నోముల మనోహర్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాతంగి వీరబాబు, సూపరింటెం డెంట్ శైలజ,కోర్టు సిబ్బంది చినమల్లయ్య, పవన్, న్యాయవా దులు,పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాపక్షం/రామన్నపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్క రించుకొని ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అశోక్ కుమార్, అశోక్ రెడ్డి కళాశాల అధ్యాపక సిబ్బంది ప్రసూన దేవి, పున్నారావు, మాలే వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, కిరణ్, నరసింహ రావు పాల్గొన్నారు.



హనుమక్క మృతి పట్ల సంతాపం

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కళ్లెం కృష్ణ గారి మాతృమూర్తి కళ్లెం హనుమక్క కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి 9:40 గంటలకు తుదిశ్వాస విడిచారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు మంగళవారం రోజున హనుమక్క భౌతిక దేహాన్ని దర్శించి, పూలమాలలు వేసి అశ్రునయనాలతో నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని హనుమక్క ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

ఎంజీయూ ఇండోర్ స్టేడియం రాష్ట్ర స్థాయి క్రీడలకు సిద్ధం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మహాత్మా గాంధీ విశ్వవిద్యా లయం, నల్గొండలో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మల్టీప ర్పస్ ఇండోర్ స్టేడియం తయారైన సందర్భంగా,తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే వివిధ క్రీడలకు ఈ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను ఉపయోగించుకోవాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.స్పోర్ట్స్ అథా రిటీ ఆఫ్ తెలంగాణ గౌరవ చైర్మన్ శివ నాగిరెడ్డి,స్పెషల్ చీఫ్ సెక్రటరీ (స్పోర్ట్స్)వాణి ప్రసాద్,వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాల స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ మద్దిలేటి ఇండోర్ స్టేడియం పూర్తి వివరాలను సమర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఉన్న ఈ ఇండోర్ స్టేడియం భవిష్యత్తులో అనేక క్రీడలకు వేదికగా మారుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/తుర్కపల్లి: తుర్కపల్లి మండలం లోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన కోట పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణిం చారు. మృతురాలి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య సహకారంతో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని, గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ 5 వేల రూపాయలు, బీరకాయల అనిల్ కుమార్ 3 వేలు,8వ వార్డు సభ్యులు దానబోయిన పోచయ్య రాణి 2,వేల రూపాయలను మృతు రాలి కుటుంబ సభ్యులకు బుధవారం అందజే



శారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యులు దానబోయిన నవీన్,నల్ల రాజు, గుంటి రాజు, దానబోయిన రాణి, పోచయ్య,మాదిగ పెద్దమతారి,బాలరాజు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): అతికం భార తమ్మ పాండరి గౌడ్‌ల స్మారకార్థం వారి కుమా రులు ఖానా ఫౌండర్ డాక్టర్ అతికం శ్రీనివాస్, డాక్టర్ అతికం గిరి ఆర్థికసహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఫంక్షన్ హాల్ లోఆత్మకూరు గ్రామానికి చెందిన గీత(గౌడ) పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు బొలగాని జయరాములు గౌడ్, ఖానా ఫౌండర్ ప్రతినిధులు అతికం శ్రీనివాస్, నాతి



గణేష్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్, పాల సంఘం చైర్మన్, గౌడ సంఘం ఉపా ధ్యక్షులు నాతి రాజు గౌడ్, కేజీకేఎస్ సంఘం జిల్లా నాయకులు పరకాల అంజయ్య, రంగ సత్యనారాయణ ఆత్మకూర్, వలిగొండ మండ లాల సంఘం మండల ప్రధాన కార్యదర్శులు గుండెగాని ఐలయ్య పాల్గొన్నారు.

కిట్స్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాపక్షం/కోదాడ: పట్టణంలోని స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో బధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. హైదరాబా ద్‌కుచెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థ ఐకెర్ అకాడమి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు ఐకెర్ అకాడమి నిర్వహించింది. ఎంపికైన ప్రాంగణ ఎంపికలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినం దించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ పెరుమాళ్లపల్లి గాంధీ, టిపివో పుష్పలత, వివిధ విభాగాధిపతులు అధ్యాప



కులు అభినందించారు. ఎంపికైన 12 మంది విద్యార్థినులకు వార్షిక వేతనం 3లక్షల వరకు ఉంటుందని ప్రిన్సిపాల్ పెరుమాళ్లపల్లి గాంధీ తెలిపారు.